# వికలాంగుల నృత్యాలకు మంత్రముగ్ధులయ్యారు

**ఆంధ్రజ్యోతి ప్రతినిధి, బెంగళూరు:** సమాజంలో అంధకారాన్ని తరిమికొట్టి వెలుగులు నింపే పండుగగా దీపావళిని ప్రత్యేకమైన స్థానం ఉంది. వికలాంగుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపేదిశలో మల్లేశ్వరంలోని మంత్రి స్క్వేర్ నగరంలో ఆదివారం రాత్రి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. సమర్థనం ట్రస్టుకు చెందిన 25 మంది బాల కళాకారులు పలు నృత్యాలతో ప్రేక్షకులను కట్టిపడేశారు. ఎన్జీఓ సంస్థ సమర్థనం వికలాంగుల జీవితాల్లో కొత్త వెలుగు నింపుతోందని మంత్రి మాల్ అధినేత నితిన్ బిర్ ప్రశంసించారు. మంత్రిమాల్ కూడా పలు సామాజిక సేవా సంస్థలకు ఊతమిస్తోందన్నారు. కళాకారుల్ని ఘనంగా సన్మానించారు.